# న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

TGBIL/25/A0887

# NYAYAMITHRA NEWS

సంపుటి : 1 సంచిక : 76 హైదరాబాద్ ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి ఆదివారం, మార్చి 22, 2026 వెల : 5/- పేజీలు : 8

VOLUME: 1 ISSUE NO:76 HYDERABAD EDITOR : KANDADI MAHENDER REDDY Sunday,March,22,2026 Rs.5/- PAGES : 8



న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666


## బీజేపీకి కాంగ్రెస్ బీ టీమ్

### రాహుల్‌పై కేరళ సీఎం పినరయి విజయన్ విమర్శ



**తిరువనంతపురం:** కాంగ్రెస్, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, రాహుల్ బీజేపీకి 'బీ టీమ్' అని విమర్శించారు. మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర దర్యాప్తు సంస్థలు దేశంలోని విపక్ష నేతలను అరెస్టు చేయడం, ప్రశ్నించేందుకు పిలిపించడం చేస్తున్నాయని, కానీ కేరళ సీఎంను మాత్రం ప్రశ్నించడం లేదని రాహుల్ ఇటీవల కేరళ పర్యటనలో వ్యాఖ్యానించారు. దీనిపైనే తాజాగా పినరయి విజయన్ స్పందించారు. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని కేరళ సీఎం విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒక వర్గానికి కొమ్ముకాస్తూ, మెజారిటీ, మైజారిటీ పాల్పడుతోందని అన్నారు. మతతత్వం ఏ రూపంలో ఉన్నా దానిని సీపీఎం సారథ్యంలోని ఎల్డీఎఫ్ వ్యతిరేకిస్తుందని, మతతత్వ కార్యకలాపాల్లో పాల్గొనే ఏ గ్రూప్ మద్దతును తీసుకోదని స్పష్టం చేశారు. శబరిమల బంగారం చోరీ వివాదంపై.. శబరిమల బంగారం చోరీ వివాదంపై అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిస్తూ, కేరళ హైకోర్టు పర్యవేక్షణలో విచారణ జరుగుతోందన్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ భిన్నమైన వాదనలు చేస్తున్నప్పటికీ విచారణను ఎక్కడా హైకోర్టు తప్పుపట్టలేదని చెప్పారు. ఈ వివాదంలో ఎవరి ప్రమేయం ఉన్నా ప్రభుత్వం విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. సీపీఎంపై విపక్షల ఆరోపణల ప్రభావం ఏప్రిల్ 19న జరిగే ఎన్నికలపై ఏమాత్రం ఉండదని ధీమా వ్యక్తం చేశారు.

## స్వేచ్ఛా నౌకాయానం, సముద్ర మార్గాల

# భద్రత ముఖ్యం

**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్‌తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఇరాన్ అధ్యక్షుడికి ఈద్, నౌరోజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ సీజన్ పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పశ్చిమాసియాలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛను కాపాడడం, సముద్ర రవాణా మార్గాలను సురక్షితంగా ఉంచడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. అంతేకాదు ఇరాన్?లో ఉన్న భారత పౌరుల భద్రతకు సంబంధించి అక్కడి ప్రభుత్వం అందిస్తున్న నిరంతర సహకారానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు."ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెస్కియాన్‌తో మాట్లాడి ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు



తెలియజేశాను. ఈ పండుగలు పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పుతాయని ఆశిస్తున్నాను. ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసే మౌలిక సదుపాయాలపై దాడులను ఖండించాను."ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులు చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇరాన్? అధ్యక్షుడితో మోదీ మాట్లాడడం ఇదే రెండోసారి. అంతకు ముందు మార్చి 12న ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. అప్పుడు ఇరాన్ అధ్యక్షుడు యుద్ధ పరిస్థితుల గురించి వివరించారు. అయితే భారత్ మొదటి నుంచి అన్ని సమస్యలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలని, ఇదే తమ స్థిరమైన విధానమని స్పష్టం చేస్తూ వస్తోంది. వాస్తవానికి పశ్చిమాసియా సంక్షోభం మొదలైనప్పటి నుంచి ప్రధాని మోదీ - సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా తదితర దేశాల నాయకులతో సంప్రదింపులు జరిపారు.

### ప్రజల ఓటింగ్ హక్కులు లాక్కోనివ్వం

## చివరి వరకూ పోరాడుతాం

**కోల్‌కతా:** ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ పై తాము సాగిస్తున్న పోరాటం కొనసాగుతుందని, ప్రజల ఓటింగ్ హక్కులను లాక్కునేందుకు ప్రధానమంత్రి మోదీ చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. రంజాన్ సందర్భంగా సెంట్రల్ కోల్‌కతాలో శనివారంనాడు జరిగిన వేడుకలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్నికలను ప్రభావితం చేసేందుకు చేపట్టిన విస్తృత ప్రయత్నంలో భాగమే ఎస్ఐఆర్ ప్రక్రియ అని విమర్శించారు.'మీ ఓటింగ్ హక్కులను లాక్కునేందుకు మోదీ చేసే ఎలాంటి ప్రయత్నాన్నైనా మేము అడ్డుకుంటాం. ప్రజాస్వామ్యం, ప్రజా హక్కులను పరిరక్షించేందుకు చివరి వరకూ పోరాడతాం' అని మమతా బెనర్జీ చెప్పారు. రివిజన్, వెరిఫికేషన్ పేరుతో ఓటర్ల హక్కులను కొల్లగొట్టే ఎలాంటి చర్యలనైనా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. బెంగాల్‌ను,



ప్రజలను విడగొట్టేందుకు ప్రయత్నించే వారికి పరాభవం తప్పదన్నారు. మతసామరస్యం పశ్చిమబెంగాల్ ప్రత్యేకత అని, ఇక్కడ హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి జీవిస్తుంటారని సీఎం గుర్తుచేశారు. సమాజాన్ని విడగొట్టే శక్తులను తిప్పిగొడతామని స్పష్టం చేశారు. టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 294 మంది సభ్యుల పశ్చిమబెంగాల్ అసెంబ్లీకి రెండు దశల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

### కబ్జాదారుల్లో అన్ని పార్టీల వారున్నార.


## ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదు

**హైదరాబాద్ :** విశ్వ నగరంగా ఎదుగుతున్న భాగ్యనగరానికి మంచి భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా హైడ్రా పనిచేస్తోందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. హైడ్రా చర్యలపై వస్తున్న విమర్శల నడుమ కమిషనర్ రంగనాథ్ టీవీ9 తెలుగు మేనేజింగ్ ఎడిటర్ రజినీకాంత్‌తో జరిగిన క్రాస్‌ఫైర్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపిందని, అక్రమణలకు గురైన వందలాది ఎకరాల భూములను కబ్జాదారుల చెర నుంచి విడిపించినట్లు రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన సంపన్నులు, రాజకీయ నాయకులు ఎవరైనా వదిలేది లేదన్నా రంగనాథ్. సంస్కరణలను ఎవరో ఒకరు మొదలు పెట్టాలి కదా అని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. అలాగే ఎలాంటి భూమి కొనాలో పబ్లిక్‌కు అర్థమవుతోందన్నారు. చెరువును కబ్జా చేసిన కట్టిన చీ కన్వెన్షన్ కూల్చాం కానీ.. బస్తీని కాదని గుర్తి చేశారు. అలాగే సున్నం చెరువు కబ్జాలోనూ అందరి ఇళ్లు కూల్చలేదన్నారు. కబ్జాదారుల్లో అన్ని పార్టీల వారున్నారు.. హైడ్రా ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదన్నారు. ప్రభుత్వాన్ని ఏదో రకంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో.. కొందరు నేతలు హైడ్రాపై దుష్ప్రచారం చేస్తున్నారని రంగనాథ్ అన్నారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఇటీవల తన నివాసంపై తలెత్తిన వివాదంపై " టీవీ9 క్రాస్ ఫైర్" కార్యక్రమంలో స్పందించారు. తన ఇల్లు 50 ఏళ్ల క్రితం కట్టిందని, అది కృష్ణకాంత్ పార్క్ లేదా మధురానగర్‌లోని ఏ బఫర్ జోన్ లేదా ఎఫ్‌టీఎల్ పరిధిలోనూ లేదని స్పష్టం చేశారు. తన తండ్రి రిటైర్డ్ ఐఏఎస్



అధికారి అని, నిబంధనలకు కట్టుబడి ఉంటారని తెలిపారు. ఇంటికి సరైన అనుమతులు, సెట్ బ్యాక్‌లు ఉన్నాయని, అనుమానం ఉంటే ఎవరైనా కొలతలు తీసుకోవచ్చని సవాల్ విసిరారు. రంగనాథ్ హైడ్రా పనితీరుపై మాట్లాడుతూ, ఇది సమాజంపై బాగా ప్రభావాన్ని చూపే ఒక ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు. కబ్జాదారులు ఎవరైనా సరే వదిలిపెట్టబోమని, చట్టపరిధిలోనే చర్యలు తీసుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. సుప్రీంకోర్టు తీర్పులు, జీహెచ్‌ఎంసీ చట్టంలోని నిబంధనల ప్రకారం నోటీసులు లేకుండా కూడా కొన్ని సందర్భాల్లో చర్యలు తీసుకునే అవకాశం ఉందని, హైడ్రా నాటకాలకు పాల్పడదని స్పష్టం చేశారు. పేద ప్రజలకు హైడ్రా ఎప్పుడూ అండగా ఉంటుందని, అక్రమ కబ్జాల విషయంలో వారిని ఇబ్బంది పెట్టదని హామీ ఇచ్చారు.

### హర్మూజ్ జలసంధిని తెరవండి'- ఇరాన్‌ను కోరిన 22 దేశాలు



**ఇరాన్:** నతాంజ్ యురేనియం శుద్ధి కేంద్రంపై జరిగిన దాడులను రష్యా తీవ్రంగా ఖండించింది. ఈ దాడులు "అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే"నని రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా అన్నారు. "ఇటువంటి బాధ్యతారహితమైన చర్యలు మొత్తం పశ్చిమాసియా ప్రాంతంలో ఒక పెను విపత్తు సంభవించేలా చేస్తాయని అన్నారు. ఈ దాడులు పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, భద్రతను మరింతగా దెబ్బతీసే లక్ష్యంతోనే జరిగాయన్నారు

## ఆరు గ్యారంటీలు

### చట్టమైతే అన్నివర్గాలకు లాభం

**హైదరాబాద్, మార్చి 21):** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్‌ను కలుస్తామని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల బిల్లుకు మద్దతు కోసం అన్నిపార్టీలకు లేఖలు రాస్తామని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన చరిత్ర అసెంబ్లీకి ఉందని ప్రస్తావించారు. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టింది. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిందని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పు కొచ్చారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ వ్యతిరేకించినా ఇబ్బంది లేద న్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం కోటి మోసాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి ఓట్లు రాబట్టడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల హామీల అమలు చట్టం ఫైల్‌పై సంతకం చేశారని ఉభయ



సభల్లో గత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన ప్రసంగంలో చెప్పారని ప్రస్తావించారు కాంగ్రెస్ హామీలు పెద్ద ఫ్రాడ్. 840 రోజులు అయినా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పెద్ద ఫ్రాడ్ అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకం చేసిన ఫైల్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. ఈ ఫైల్ ఢిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా. ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఒక బడ్జెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉందని. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు చట్టమైతే అన్నివర్గాలకు లాభం కలుగుతుందని చెప్పుకొ చ్చారు. ప్రజల తరఫున ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడుతున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

### ఏపీ పారిశ్రామిక రంగంలో

## మరో ముందడుగు

**అమరావతి, మార్చి 21:**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో గొప్ప ముందడుగు పడింది. ఏపీ పారిశ్రామిక ప్రస్థానంలో ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలవబోతుంది. గత 21 నెలల కూటమి ప్రభుత్వ కృషితో ఈ భారీ ప్రాజెక్టు సాకారం కాబోతోంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఏర్పాటు కానున్న ఈ ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చేయనుంది. భారీ పెట్టుబడి ఆర్థిక వృద్ధిసుమారు రూ. 1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటి. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నక్కపల్లి, పాయకరావుపేట, చుట్టుపక్కల ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఉక్కు కర్మాగారం వస్తే దానిపై ఆధారపడే వందలాది చిన్న తరహా పరిశ్రమలు చుట్టుపక్కల ఏర్పడతాయి. తద్వారా పరోక్ష ఉపాధి భారీగా పెరుగుతుంది. ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ సంస్థలు ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని లక్ష్యంగా



పెట్టుకున్నాయి. ఈ సంస్థలు అత్యంత ఆధునికమైన, పర్యావరణహితమైన సాంకేతికతను ఇక్కడ ఉపయోగించనున్నాయి. 23న భూమిపూజ. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో కలిసి ఈనెల 23వ తేదీన (సోమవారం) భూమిపూజ చేయనున్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టు కేవలం ఒక ఫ్యాక్టరీ మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్‌ను 'భారతదేశ ఉక్కు రాజధాని'గా మార్చే దిశగా వేసిన బలమైన అడుగని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

## ఈ పంట సాగుతో మంచి

### దిగుబడితో పాటు అధిక ఆదాయం.

**సిద్దిపేట :** బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే ఇవాళ రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. అసెంబ్లీలో తాము గట్టిగా ఒత్తిడి చేయటం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగ ట్టారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారని.. క్వింటాల్‌కు రూ. 2400 మద్దతు ధర ఉంటే.. ప్రభు త్వం కొనుగోలు కేంద్రాలు తెరవకపో వడంతో నిన్నటిదాకా రైతులు బయట దళారు లకు రూ. 1600-1700లకే అమ్ముకుని తీవ్రంగా నష్టపోయారన్నారు.'ప్రభుత్వం ముందే ఈ కేంద్రాలను ప్రారంభించి ఉంటే రైతుల ఒదరికీ మేలు జరిగేది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే 20 నుంచి 25 శాతం మొక్కజొన్న దళారుల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఇప్పటికైనా రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలి. మన ప్రాంతంలో సన్‌ఫ్లవర్ కూడా బాగా సాగు



చేస్తున్నారు. దానికి కూడా ఈరోజు కొనుగోలు కేంద్రం ప్రారంభించాం. సన్‌ఫ్లవర్‌కు క్వింటాల్‌కు రూ. 7721 మద్దతు ధర ఉంది. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఆదాయం పొందాలి. సన్‌ఫ్లవర్ తక్కువ కాలంలో పూర్తయ్యే పంట. దీనివల్ల అధిక ఆదాయంతో పాటు మంచి దిగుబడి కూడా వస్తుంది. పంట మార్పిడికి కూడా ఇది ఎంతో ఉపయోగకరం. రాబోయే రోజుల్లో దీన్ని ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని రైతులకు పిలుపునిస్తున్నా. ఈ యాసంగిలో మన సిద్దిపేట ప్రాంతంలో ఇంత మంచి దిగుబడి వస్తుందంటే, స్థాయిలో పంటలు పండుతున్నాయంటే దానికి కారణం కాళేశ్వరం ప్రాజెక్టే. పంటను అమ్ముకుని ప్రభుత్వ మద్దతు ధరను పూర్తిస్థాయిలో పొందాలి.' అని సూచించారు.

# Farmers forced to sell maize below MSP due to late procurement centres

**Siddipet:**
Former Minister T. Harish Rao on Saturday said delays in opening maize procurement centres have caused significant losses to farmers, with nearly 25 per cent of the produce already sold to middlemen.
Speaking after inaugurating a maize procurement centre at the Siddipet Market, he said farmers were forced to sell maize at Rs 1,700 per quintal to middlemen, well below the Minimum Support Price (MSP) of Rs 2,400.
Stating that maize has been cultivated across 10 lakh acres in the State, Rao urged farmers to sell their produce at government procurement centres to secure better prices.He alleged that the Congress government opened the procurement centres only after sustained pressure and protests by the BRS.



Highlighting the impact of the Kaleshwaram Lift Irrigation Scheme (KLIS), Rao said the area under paddy cultivation in Siddipet constituency had increased from 8,000Former Minister Harish Rao said delayed maize procurement forced farmers to sell at low prices, causing losses, and credited protests for opening centres while highlighting KLIS's role in boosting cultivation and improving agricultural conditions in Siddipet.
acres to 80,000 acres following the construction of multiple reservoirs.He added that prior to the formation of Telangana, even fodder had to be procured from Andhra Pradesh to meet cattle needs during summer. However, he said, the KLIS transformed agriculture in the region, enabling farmers to two crops annually.

# Illegal Samosa Manufacturing Unit Busted in Jiyaguda



**Hyderabad:** In a coordinated operation, the Hyderabad Food Adulteration Surveill ance Team (H-FAST) of the Task Force, in close coordination with the Kulsumpura pol ice, raided an illegal food manufacturing unit operating at Jiyaguda. During the raid, it was found that the unit was eng ged in large-scale preparation of sam osas under extremely unhygienic conditions without possessing any valid FSSAI license, trade license, or fire safety clearance. Also Read - Part Time Job Fraud Tops Cyber abad Crime in 2025 The accused, identified as Abdul Rasheed (73) was found to be using spoiled and substandard ingredients, including stale boiled eggs and repeatedly used cooking oil, thereby endangering public health. The police seized 500 spoiled boiled eggs, five kgs reused cooking oil, 350 egg samosas, 600 sweet corn samosas, 1000 onion samosas apart from the raw material used for preparing samosas. The police said necessary legal action was being initiated, and further invly unhygienic conditions without possessing any valid FSSAI license, trade license, or fire safety clearance. Also Read - Part Time Job Fraud Tops Cyber abad estigation is in progress at Ku lsumpura police station. Task Force D eputy Comm ission Gaikwad Vaibhav Raghunath, said the police and H-FAST would continue its drive against food adulteration and illegal food manufacturing activities. Citizens are encouraged to report such unlawful practices through official channels and help ensure public health and safety.

# Alert Bus Driver Saves 35 Passengers' Lives in Vizianagaram

**Bhubaneswar:**
A major mishap was averted in the early hours of Saturday after a private passenger bus travelling from Bhubaneswar to Malkangiri caught fire near Rambhadrapuram in Andhra Pradesh, close to the Odisha border. The incident occurred around 3 am when the vehicle allegedly developed a short circuit, triggering a blaze that spread rapidly and engulfed the bus within minutes. Thick smoke soon filled the vehicle, creating panic among the passengers. Also Read - Naidu Offers Special Prayers in Tirumala with Family Eyewitnesses said that the driver's swift respo nse and the alertness of passengers ensured a quick evacuation. All 35 passengers on board, including Malkangiri MLA Mangu Khila, managed to escape safely without ircuit, trigger-



ing a blaze that spread ircuit, triggering a blaze that spread rapidly and engulfed the bus within minutes. Thickapidly and engulfed the bus within minutes. Thickany injuries. Fire services personnel rushed to the spot and brought the flames under control. However, the bus was completely gutted, reduced to a charred shell before the fire could be contained. Local authorities later arranged an alternative vehicle to ferry the stranded passengers to their destination. Officials have initiated an investigation into the incident. While a short circuit is suspected to be the cause, authorities said the exact reason will be established after a detailed technical examination.

# Telangana allocates Rs 875 crore to IT; bets on digital growth

**HYDERABAD:** The state government has allocated Rs 875 crore to the Information Technology department, underscoring its push to strengthen the state's fast-growing digital economy and expand technology infrastructure.Presenting the Budget on Friday, Deputy Chief Minister and Finance Minister Mallu Bhatti Vikram arka said that the state's IT exports had reached Rs 3.13 lakh crore, while the sector had generated employment for more than 9.39 lakh people, reflecting Telangana's growing prominence as a major technology hub.
Hyderabad continues to play a key role in India's Global Capability Cen tre ecosystem, with nea rly 20 percent of the country's total GCCs located in the city. More than 70 new GCCs were established in Hyderaba d during 2024-25, he said and added that in a further boost to the city's global tech profile, Google had set up its Google Safety Engin eering Centre in Hyderabad."To ensure that IT growth is not limited to the western parts of Hyderabad, the government is promoting the GRID policy, Growth in Dispersion, aimed at expanding IT development across other parts of the city," he said.The government is also focusing on str engthening digital connectivity in rural and



public institutions through the T-Fiber network. In an effort to cut spending on internet services currently sourced from private providers and to offer secure high-speed connectivity through the state's own network, fibre connections have already been extended to 8,888 gram panchayats in 424 mandals and 4,800 government institutions. The state has now set a target of extending T-Fiber connectivity to 50,000 government institutions by the end of this year.The 2026-27 Budget introduces a cashless treatment initiatiState has already openve under the Employees Health Scheme (EHS), to be implemented through the Rajiv Aarogyasri Trust, covering government employees, pensioners and their dependent family members, and enabling access to treatment for 1,998 diseases across government hospitals and 421 empanelled private hospitals, with around 23.51 lakh beneficiaries expected to be covered.Presenting the Budget in the State Legislative Assembly, Deputy s on maternal and child health, youth wellness, control of chronic diseases and mental healthcare.On the infrastructure front, the government plans to expand tertiary healthcare capacity, with beds in government hospitals projected to reach 44,029 by the end of 2026, exceeding the In dian Public Health Standards norm.The State has already opensions at Nizam's Institute of Medical Sciences and Warangal MuState has already openlti Super Speciality Ho rts noted that while the Telangana health Budget (2026-27) shows gradual improvement, it lacks a major shift. Spending remains around 4-5% of the total Budget, below the recommended 8%, with a continued focus on infrastructure and tertiary care that involves high recurring costs.
Members of the Indian Medical Association, Telangana State, said, "While the state has exceeded bed-to-population norms, true healthcare resilience is impossible without addressing the shortage of specialist doctors."Indiramma Family Life Insurance Scheme: Rs 5 lakh cover for 1.15 crore families
Cashless Health mented via the Rajiv Aarogyasri Trust, covering 23.51 lakh employees, pensioners and dependents for 1,998 ailments
Accident Insurance: Up to Rs 1.2 cr in case of death due to accidents
: Completion of TIMS hospitals at Sanathnagar, LB Nagar and Alwal, along with expansion of NIMS

# Eid-ul-Fitr Celebrated with Fervour in Hyderabad

**Hyderabad:** A large number of people gathered at Mecca Masjid in Hyderabad near Charminar to offer Namaz on Eid-ul-Fitr. They celebrated the festival with fervor. The lanes and bylanes near Charminar came alive as devout turned up in large numbers to participate in prayers in the morning. AIMIM chief Asaduddin Owaisi joins others in offering namaz at Mir Alam Eidgah in Hyderabad. After completion of prayers, they exchanged greetings with each other. The



police diverted the traffic at Charminar and Mir Alam Eidgah to ensure that the devout offer prayers in a hassle-free manner.

# Kerala Congress Strongman K Sudhakaran Finally Relents, Declares He Will Not Contest As An Independent Candidate

**THIRUVANANTHAPURAM:** After keeping the Congress high command on edge for the past 48 hours, Kannur MP and senior party leader K Sudhakaran firmly announced he would not run as an independent candidate in the upcoming assembly polls. His decision brought immense relief not only to the high command but also to the Kerala unit of the Congress, which is going all out to return to power. For the past two to three days, Sudhaka ran had remained adamant about contesting from Kannur. Sev eral senior leaders, including party president Mallikarjun Kharge, A K Antony, Madhusoodhan Mistry, Ramesh Chennithala, and PCC president Sunny Joseph, tried to convince him, but he refused to relent.



Also Read - Rajendra Vishwanath Arlekar Takes Oath as 23rd Governor of Kerala The party high command stuck to its earlier decision not to field any sitting MPs in the assembly elections. His adamant stand also delayed the announcement of the second list of Congress candidates. Rumours swirled that Sudhakaran might leave the party and run as an independent, but his pressure tactics didn't work. After keeping silent for two or three days, Sudhakaran finally spoke in Delhi on Thursday evening, answering questions from the large crowd of media gathered outside his residence.from the large crowd of from the large crowd of Also Read - 10-Year-Old Girl Dies, 18 Students Hurt in Kerala School Bus Accident When asked if he would remain in the party, Sudhakaran replied, "If I don't continue in the party, then where will I go?" Regarding being denied a ticket to contest from Kannur, he clarified, "Denial of candidature does not mean I have been thrown out of the party." On whether he would run as an independent candidate, he said, "No, I will not contest as an independent. I will only run if the party recognizes and supports my candidature." Addr essing reports about forming committees in several constituencies, he explained, "These are party committees working for the organisation." When questioned about challenging the party, he responded, "The party is very big. I am so small. How can I challenge it? I will follow party norms and campaign across the state."

# 'Won't Allow BJP To Snatch Voting Rights, Will Fight Till End': Mamata At EID Congregation In Kolkata

**Kolkata:** West Bengal Chief Minister Mamata Banerjee on Saturday accused the BJP-led Centre of attempting to "snatch away the voting rights" of people through the ongoing revision of electoral rolls ahead of the assembly polls.
Mamata Banerjee and TMC leader Abhishek Banerjee participated in Eid celebrations at Kolkata's Red Road. Addressing thousands of worshippers after Eid prayers, the Trinamool Congress (TMC) supremo alleged that the Special Intensive Revision of electoral rolls — which the ruling party claims has led to large-scale deletions of voter names — was part of a broader attempt to influence the electoral process in the state."We will not allow Modi ji and the BJP to take away your voting rights. We will fight till the end to protect democracy and the rights of every citizen," Banerjee said at the gathering. "BJP is a party of thieves and goons, a party of traitors. Some traitors take money from the BJP to divide votes." Mamata added.Her remarks come amid an intensifying political row over the electoral roll scrutiny exercise, which the TMC has repeatedly described as an attempt to remove names of genuine voters, particularly from minority-dominated areas, ahead of the assembly polls.Banerjee warned that any move to disenfranchise voters in the name of revision or verification of electoral rolls would be resistedhas repeatedly described as an attempt to remove names of genuine voters, particularly from minority-dominated areas, ahead of the assembly polls.Banerjee warned that any move to disenfranchise voters in by her party. "Those who are targeting Bengal and trying to divide people should go to hell," she said, drawing loud cheers from the gathhas repeatedly described as an attempt to remove names of genuine voters,



particularly from minority-dominated areas, ahead of the assembly polls.Banerjee warned that any move to disenfranchise voters inering. The chief minister also invoked Bengal's long tradition of communal harmony, saying the state would not allow forces trying to polarise society to succeed.
"Bengal beieves in unity. Hindus, Muslims, Sikhs, Christians — everyone lives together here. We will not allow anyone to break this social fabric," she said. The annual Eid congregation at Red Road — one of the largest in eastern India — has often doubled as a political platform during election years, offering parties an opportunity to reach out to the state's sizeable Muslim electorate, which constitutes around 30 per cent of the population.
This year' event carries added political significance as the state heads towards a high-stakes assembly election, with the TMC seeking a fourth consecutive term while the BJP attempts to consolidate the gains it made in the 2019 Lok Sabha and 2021 assembly elections.

# CM Chandrababu Naidu to lay stone for AMNS plant on March 23

VISAKHAPATNAM: The foundation stone for the proposed steel plant being established by ArcelorMittal Nippon Steel in Nakkapalli mandal of Anakapalle district will be laid on March 23 by Chief Minister N Chandrababu Naidu, Deputy Chief Minister Pawan Kalyan and IT Minister Nara Lokesh.
Ahead of the foundation stone laying ceremony, Home Minister Vangalapudi Anitha inspected the proposed



site on Saturday and reviewed arrangements with officials from various depatments.During the visit, she discussed traffic regulation and vehicle parking arrangements as a large turnout is Officials briefed her on the plans being prepared to regulate the movement of vehicles.Considering the participation of the Chief Minister, Deputy Chief Minister, and other ministers in the stone laying ceremony, she also reviewed security arrangements at the venue.Take steps for smooth conduct of event: AnithaShe directed officials to take necessary measures for smooth conduct of the event.Anitha asked officials to make appropriate arrangements at the venue, including seating, access routes and other basic facilities for those attending the programme. As a large number of students are expected to participate in it, she instructed officials to provide adequate arrangements for them.She also emphasised the need for coordinated planning among departments and directed officials to ensure that the surroundings of the foundation stone-laying site are kept clean and properly maintained.

# Andhra govt to reintroduce kerosene supply in Agency areas as precaution: Minister Nadendla Manohar

**VIJAYAWADA:**
The State government will reintroduce kerosene supply in select Agency and rural areas as a precautionary measure amid global LPG supply uncertainties, even as there is no shortage of domestic cooking gas, Civil Supplies Minister Nadendla Manohar said on Friday.
Addressing the media in Vijayawada, the Minister said Andhra Pradesh, which had earlier been made largely kerosene-free, will now resume limited kerosene distribution to ensure that no household faces hardship.
Kerosene supply will initially be provided in agency areas and rural regions, particularly where LPG access is limited, and will be expanded based on need. The government is also working on a policy to encourage a shift from LPG cylinders to piped natural gas (PNG) in urban areas to ease pressure on cylinder supply.
The decision comes in the wake of global disruptions in LPG supply due to the ongoing conflict in West Asia.He clarified that there is no shortage of LPG in the State and urged the public not to panic or believe rumours circulating on social media. LPG supply is being handled by major oil companies such as Indian Oil Corporation, Bharat Petroleum Corporation Limited and Hindustan Petroleum Corporation Limited, with sufficient stocks available to meet demand.
The Minister said domestic LPG supply is continuing without disruption, while commercial supply is being prioritised for essential services including hospitals, schools and hostels. He noted that panic-driven bookings had surged in recent days but are now stabilising.
To ensure transparency and prevent misuse, OTP-based booking has been made mandatory. Officials have been directed to monitor agency-wise supplies, pending deliveries and suspicious transactions. The Minister said action is being taken against 6 to 9 agencies for irregularities.He assured that the government is taking all steps to maintain



uninterrupted supply and appealed to the public to avoid unnecessary bookings and not to panic.Addressing a teleconference with Parliamentary constituency-wise coordinators, Manohar said the membership drive reflects the vision and ideals of party president Pawan Kalyan and should be treated as a collective responsibility.He urged elected representatives to balance their legislative duties while dedicating the remaining time over the next two weeks exclusively to party work, with a focus on enrolling new members and renewing existing member that the programme should not be viewed as a routine organisational exercise but as a political movement. He called for systematic field-level planning, regular review meetings and preparation of clear reports based on interactions with people at the grassroots.
These reports would help He assured leaders that the party's IT team would provide support to resolve technical issues during the enrolment process and said a special coordination team has been constituted at the central office to ensure smooth implementation of the programme.
Manohar also informed that coordinators have been appointed for all Parliamentary constituencies to avoid any gaps in coordination.

# First Supplementary Voter List In Bengal Likely On March 23; EC Forms Appellate Tribunal For Voter List Disputes




**Kolkata:** The first supplementary voter list in West Bengal is likely to be published on March 23, an Election Commission official said on Friday. The scheduled release on March 19 was deferred at the last moment as the process was not yet completed. The official said preparations are underway to display the updated voter list across nearly 80,000 polling booths in the state once it is finalised by next Monday.The publication of the supplementary list assumes significance as it is likely to include the names of voters whose applications were marked as "under adjudication" after the final electoral roll was published on February 28. According to the poll official, over 60 lakh names were initially marked as "under adjudication", of which more than 27 lakh cases have been disposed of till Friday afternoon.The delay in publication triggered political reactions, with Chief Minister Mamata Banerjee alleging that eligible voters were being harassed due to the delay. The EC official attached to the Chief Electoral Officer's office said the exercise is being carried out "on a war footing" in compliance with Supreme Court directions and under the supervision of the Calcutta High Court.After March 23, additional lists could be published in phases as more claims are settled, he explained. West Bengal will vote in two phases on April 23 and 29, with counting set to take place on May 4.

## Maharashtra | State Women's Commission Chairperson Rupali Chakankar Resigns Following Ashok Kharat Row



**Mumbai:** Following mounting pressure in the row involving Ashok Kharat, Rupali Chakankar, the Chairperson of the State Women's Commission, Maharashtra, tendered her resignation on Friday.Kharat is an accused in an alleged rape case in Nashik. She submitted her resignation by writing a letter addressed to Maharashtra Chief Minister Devendra Fadnavis.Meahile, the Maharashtra State Women's Commission has formally requested the Maharashtra Director General of Police, Sadanand Date, via a letter, to appoint a 'Special Investigation Team' (SIT) to probe Chaankar had made this demand in her letter addressed to the DGP. Later on Friday evening, she visited Deputy Chief Minister Sunetra Pawar and formally handed over her resignation.Allegations are being levelled against Chakankar regarding her purported connections According to sources, Chief Minister Devendra Fadnavis had instructed Chakankar on Friday evening to step down from her post.In her letter addressed to the DGP, Chakankar noted that Ashok Kharat stands accused of repeatedly subjecting a 35-year-old woman from Nashik to sexual assault over a period years.Maharashtra Minister of State for Home Pankaj Bhoyar (Rural) told reporters, "It is being reported that several individuals are involved in this case. The full sequence of events will not come to light until a thorough investigation is conducted. Consequently, the ultimate truth will emerge only after a comp rehensive inquiry gations that decisions favouring the 'fake godman' Ashok Kharat were taken during the tenure of Uddhav Thackeray as Maharashtra Chief Minister. We have not yet received specific information regarding this matter. However, if such incidents did indeed occur, they will be investigated. Further action will be taken against all guilty parties involved," added Bhoyar. Congress leader Vijay Wad ettiwar termed Chakankar as a small fish. In a post on X, he Chakankar, the chairperson of the most ineffective women's commission in the state, has resigned, but she has not lost her dignity while resigning! She has mentioned in the letter that she is resigning voluntarily for personal reasons! That means they don't feel any regret or mistake for the pressure they put on women and journalists in the Ashok Kharat case, and the efforts they made to prevent a police complaint case.""Chakankar's behaviour, while resigning, as if it were a favour, is condemnable. Rupali Chakankar is a small fish. How many other ministers were there? Who gave royal protection to this rapist father and tried to save him? Action should be taken against all of them. An investigation should also be conducted into which leaders and ministers called to suppress this matter, and action should be taken," the senior Congress leader said.

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక
ఆదివారం, మార్చి 22, 2026
Sunday,March,22,2026

# రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్

దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి. మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృథా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృథా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృధాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ధి చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లునరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్ధరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు



విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది. కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు తగ్గించుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం చేయనంత వరకు బడ్జెట్ కేటాయింపులు ఘనంగానే ఉంటాయి. ఆయరణలో దెబంతింటాయి.

# యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం



## ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం

## సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం

## ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్

## ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత

**వాషింగ్టన్,మార్చి21:** యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణ్యా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ డానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రి త్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

# తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం



## దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్

## హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం

**టెహ్రాన్,మార్చి21:** రోజురోజుకూ ఇరాన్ యుద్ధం తీవ్రరూపం దాల్చుతోంది. ఈ క్రమంలోనే హిందూ మహాసముద్రం పైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిసైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించ లేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టా÷-గ్గ÷ట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా అప్పట్లో పేర్కొంది. అయితే ఈ క్షిపణులను ఎప్పుడు ప్రయోగించారన్న దానిపై స్పష్టత లేదు. డిగో గార్సియా హిందూ మహాసముద్రంలో యూఎస్-యూకేకు ఉన్న వ్యూహాత్మక సైనిక స్థావరం. హిందూ మహాసముద్రంలో 60 దీవుల సముదాయం చాగోస్. అందులో అతిపెద్దదే డిగో గార్సియా. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని కార్యకలాపాల కోసం అమెరికా దీనిని ప్రధానంగా వినియోగిస్తోంది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు, ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌ను ఆక్రమించే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందని వార్తలు వస్తున్నాయి. ఆ క్రమంలోనే పశ్చిమాసియాలో మరో మూడు యుద్ధనౌకలను మోహరించేందుకు అమెరికా సిద్ధమైంది. యూఎస్ఎస్ బాక్సర్, మరో రెండు యుద్ధనౌకలు దాదాపు 2,500 మంది నౌకాదళ సిబ్బందితో పశ్చిమాసియా దిశగా వెళ్తున్నట్లు అమెరికా అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యానికి చెందిన యాంఫిబియస్ అసాల్ట్ షిప్ యూఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు తెలుస్తోంది.ఈ పరిణామాల వేళ..ఈ క్షిపణుల ప్రయోగం గురించి వెలుగులోకి వచ్చింది. తమవద్ద క్షిపణుల పరిధి 2000 కి.మీ. వరకు ఉంటుందని ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. కానీ చెప్పిన దానికంటే ఇరాన్ వద్ద ఉన్న మిస్సైళ్ల పరిధి చాలా ఎక్కువే ఉండొచ్చని తాజా ఘటన వెల్లడి చేస్తోంది

# యుఎన్ఐ ఆఫీసు స్వాధీనం

## జర్నలిస్టులను బయటకు పంపిన పోలీసులు

## హైకోర్టు ఆదేశాలతో కేంద్రం నిర్ణయం

**న్యూఢిల్లీ,మార్చి21:** దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా వార్తా ఏజెన్సీ యుఎన్ఐ ఆఫీసును శుక్రవారం రాత్రి మూసివేశారు. పారామిలిటరీ దళాలు, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆ ఆఫీసుపై దాడి చేశాయి. సుమారు 50 మంది జర్నలిస్టులను ఆ ఆఫీసు నుంచి బయటకు గెంటివేశారు. భూ వివాదం నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం రఫీ మార్గ్‌లో ఉన్న యూఎన్ఐ ఆఫీసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లాండ్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్లకు రక్షణ కల్పించేందుకు యూఎన్ఐ సిబ్బందిని ఖాళీ చేయించినట్లు డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ తెలిపారు.అయితే తమకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని యూఎన్ఐ తన ప్రకటనలో తెలిపింది. బలవంతంగా ఆఫీసును ఖాళీ చేయించినట్లు ఆ సంస్థ ఆరోపించింది. కొందరు ఉద్యోగులను ఈడ్చుకెళ్లారని యూఎన్ఐ పేర్కొన్నది. న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన భూకేటాయింపును రద్దు చేయడంతో శుక్రవారం రాత్రి పోలీసుల యూఎన్ఐ ఆఫీసును సీజ్ చేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూఎన్ఐ ఆఫీసును ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ చర్య పత్రికా స్వేచ్ఛపై దాడిగా యూఎన్ఐ పేర్కొన్నది. నాలుగు దశాబ్దాల క్రితం కేటాయించిన భూమిపై ఏజెన్సీ ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.1979 భూ కేటాయింపు చట్టం ప్రకారం భూమి తీసుకున్న రెండేళ్లలోనే నిర్మాణాన్ని చేపట్టాలి, కానీ యూఎన్ఐ ఆ పనిచేయలేదని హైకోర్టు వెల్లడించింది.



# మాల్దీవులలో పెనుప్రమాదం.. రేమండ్ ఎండీకి తప్పిన ప్రాణాపాయం.. ఇద్దరు గల్లంతు



**న్యూఢిల్లీ:**మాల్దీవులలో పెనుప్రమాదం చోటుచేసుకుంది. ప్రముఖ పారిశ్రామికవేత్త, రేమండ్ గ్రూప్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సింఘానియా మాల్దీవులలో జరిగిన ఓ భారీ బోటు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. పర్యాటకులతో వెళ్తున్న స్పీడ్ బోట్ సముద్రంలో బోల్తా పడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గౌతమ్ సింఘానియాకు స్వల్ప గాయాలు కాగా.. ఇద్దరు భారతీయులు సముద్రంలో గల్లంతవ్వడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.
అసలేం జరిగిందంటేశుక్రవారం తెల్లవారుజామున మాల్దీవులలోని వావు అటోల్ ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సుమారు ఏడుగురు ప్రయాణీకులతో వెళ్తున్న స్పీడ్ బోట్.. వి ఫెలిదూ ద్వీపం సమీపంలో ఒక్కసారిగా బోల్తా పడింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 1.15 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. బోటు తిరగబడటంతో ప్రయాణికులందరూ సముద్రంలో పడిపోయారు.రేమండ్ ఎండీ గౌతమ్ సింఘానియా సేఫ్ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ టీమ్, గౌతమ్ సింఘానియాతో పాటు మరికొందరిని సురక్షితంగా బయటకు తీశారు. సింఘానియాకు స్వల్ప గాయాలవ్వడంతో ప్రాథమిక చికిత్స అనంతరం ఆయన ముంబైకి చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నారని సమాచారం.గల్లంతైన వారిలో దిగ్గజ డ్రైవర్ హరిసింగ్ఈ ప్రమాదంలో ఇద్దరు భారతీయ పౌరులు సముద్రంలోనే గల్లంతయ్యారు. వారి కోసం మాల్దీవ్స్ నేషనల్ డిఫెన్స్ ఫోర్స్ విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టింది. గల్లంతైన వారిలో భారత మోటార్ స్పోర్ట్స్ రంగంలో దిగ్గజంగా పేరుగాంచిన ర్యాలీ డ్రైవర్ హరి సింగ్ ఉన్నట్లు సమాచారం. హరి సింగ్ వంటి ప్రముఖ క్రీడాకారుడు గల్లంతవ్వడంతో క్రీడా, కార్పొరేట్ వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవు తోంది. ప్రమాదానికి కారణం ఏంటిఈ బోటులో భారతీయులతో పాటు బ్రిటన్, రష్యాకు చెందిన పర్యాటకులు కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో వాతావరణం అనుకూలించలేదా లేక బోటు నిర్వహణలో ఏవైనా లోపాలు ఉన్నా యా అనే కోణంలో మాల్దీవులలోని అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం హెలికాప్టర్లు, రెస్క్యూ బోట్లతో సముద్రాన్ని జల్లెడ పడుతున్నారు. ఓ వైపు గౌతమ్ సింఘా నియా క్షేమంగా తిరిగిరావడంతో రేమండ్ గ్రూప్ ఊపిరి పీల్చుకున్నప్పటికీ.. హరి సింగ్ ఆచూకీ ఇంకా లభించకపోవడం అందరినీ కలవ రపెడుతోంది. గల్లంతైన వారు క్షేమంగా తిరిగి రావాలని దేశవ్యాప్తంగా ప్రార్థనలు చేస్తున్నారు.

# కాశీలో బిర్యానీ తింటే మనోభావాలు దెబ్బతింటాయా : ఒవైసీ



**న్యూఢిల్లీ:**పవిత్ర కాశీ పుణ్యక్షేత్రంలోని గంగా నది సాక్షిగా సాగిన ఓ ఇఫ్తార్ విందు ఇప్పుడు రాజకీయ రణరంగానికి వేదికైంది. గంగా నదిలో పడవపై ప్రయాణిస్తూ చికెన్ బిర్యానీ తిని, ఎముకలను, వ్యర్థాలను నదిలోకి విసిరేశారనే ఆరోపణలతో పోలీసులు 14 మంది ముస్లిం యువకులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, మత మనోభావాలను దెబ్బతీశారనే ఫిర్యాదు మేరకు కోత్వాలి పోలీసులు ఈ చర్యలు చేపట్టారు.ఈ అరెస్టులపై ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం నదిలో ఆహారం తిన్నంత మాత్రాన మత మనోభావాలు ఎలా దెబ్బతింటాయని ఆయన ప్రశ్నించారు. "నదిలోకి వదిలేస్తున్న మురుగునీరు మీకు బాధ కలిగించడం లేదా? యువకులు ముస్లింలు కావడమే వారు చేసిన నేరమా" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రంజాన్ మాసంలో మద్యం దుకాణాలు తెరిచి ఉంచడం వల్ల తన మత మనోభావాలు దెబ్బతినవా అని వారణాసి అధికారులను నిలదీశారు. ఈ అరెస్టులు పూర్తిగా వివక్షతో కూడుకున్నవని ఆయన ఆరోపించారు.బీజేపీ యువమోర్చా నగర యూనిట్ అధిపతి రజత్ జైస్వాల్ ఇచ్చిన ఫిర్యాదుతోనే ఈ వివాదం మొదలైంది. గంగా నది సనాతన ధర్మం పాటించే కోట్లాది మందికి అత్యంత పవిత్రమె నదని, అటువంటి చోట మాంసాహారం భుజి ంచి, వ్యర్థాలను నదిలో పారవేయడం భక్తుల విశ్వాసాలను అవమానించడమేనని ఆయన పేర్కొన్నారు. హిందువుల మనోభా వాలను దెబ్బతీసే ఉద్దేశంతోనే ఈ చర్యకు పాల్పడ్డారని ఆయన తన ఫిర్యాదులో ఆరోపించా రు. అయోమయంలో కాశీ భక్తులుకాశీలో గంగాజ లంతో పూజలు చేసే భక్తులు ఈ ఘటనపై అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా, మరోవైపు ఈ అరెస్టులు రాజ్యాంగ వాదిస్తున్నారు.

# అడవి తల్లి ఒడిలో ఏనుగుల జోలపాట



**తమిళనాడు :**నిశ్శబ్దంగా ఉన్న అడవి.. చుట్టూ పచ్చని చెట్లు.. ఆ ప్రకృతి ఒడిలో ఏనుగుల కుటుంబం గాఢ నిద్రలో ఉంది. ఒక చిన్ని ఏనుగు పిల్ల తన రక్షణ కోసం, ప్రేమ కోసం తన కాలును పెద్ద ఏనుగుపై వేసి హాయిగా నిద్రిస్తోంది. చూసే ప్రతి కంటిని తడిమే ఈ అద్భుత దృశ్యం తమిళనాడులోని ఆనమలై టైగర్ రిజర్వ్లో ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా తమిళనాడు అటవీ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి సుప్రియ సాహు పంచుకున్న ఈ పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతూ ప్రకృతి ప్రేమికులను మంత్రముగ్ధులను చేస్తోంది.మనుషుల లాగే ఏనుగుల ప్రపంచంలో కూడా కుటుంబమే సర్వస్వం. ప్రేమ, భద్రత, ఆప్యాయత అనే బంధాలు వాటి మధ్య ఎంత బలంగా ఉంటాయో ఈ చిత్రం నిరూపిస్తోంది. ఆ ఏనుగు పిల్ల తన పెద్దల మీద కాలు వేసి పడుకోవడం కేవలం నిద్ర కోసం కాదు, తన వెనుక ఒక కొండంత అండ ఉందనే నమ్మకం కోసం. ఈ నిశ్శబ్ద అడవి వాటికి ఒక ఊయలలా మారి, ప్రాణకోటిని తన గుండెల్లో దాచుకుంటోంది. ధను పరణ్ అనే ఫోటోగ్రాఫర్ తన లెన్స్‌లో బంధించిన ఈ క్షణం, అడవి యొక్క శాశ్వతత్వాన్ని, దాని రక్షకత్వాన్ని ప్రతిబింబిస్తోంది.
అడవి లేకపోతే ఏముంది "అడవులు లేకపోతే ఏదీ ఉండదు.. ఏదీ మిగలదు" అనే పచ్చి నిజాన్ని ఈ ఫోటో మనకు గుర్తు చేస్తోంది. కేవలం ఏనుగులకే కాదు.. వన్యప్రాణులకు, నదులకు, చివరికి మానవ మనుగడకు అడవులే జీవనాధారం. అడవులు అంతరిస్తే ఈ ప్రపంచం నిరుపేదగా, కఠినంగా, శూన్యంగా మారిపోతుంది. అడవి తల్లి రక్షణలో ఉన్నప్పుడే జీవవైవిధ్యం వికసిస్తుందని, దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని ఈ సందర్భం హెచ్చరిస్తోంది.
ప్రకృతి ఒడిలో ఒక అపురూప కావ్యంఅంతర్జాతీయ అటవీ దినోత్సవం వేళ, ఈ దృశ్యం కేవలం ఒక ఫోటో మాత్రమే కాదు.. ప్రకృతి మనకు ఇస్తున్న ఒక సందేశం. మనం అడవిని కాపాడితే, అది మనల్ని ఒక తల్లిలా, ఒక ఊయలలా కాపాడుతుందనడానికి ఈ ఏనుగుల కుటుంబమే నిదర్శనం. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే వేలాది మందిని ఆకర్షించిన ఈ చిత్రం, అడవి లేనిదే జీవం లేదనే సత్యాన్ని చాటిచెబుతోంది.

# ఈవీఎం- వీవీప్యాట్ల రాండమైజేషన్ పై ఈసీ తాజా వ్యూహం




**బెంగాల్ :**నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఏప్రిల్ 9వ తేదీన కేరళ, అదే నెల 23వ తేదీన తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. ఒకేద శలో ఇవి ముగుస్తాయి. మే 4వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఈ వివరాలను కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఎన్నికలు ఎదురొ ంటోన్న నాలుగు రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ కూడా ఉంది. ఈ రాష్ట్రంతో పాటు తమిళ నాడు, కేరళ, అస్సాం, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరీ ఉన్నాయి.ఈ పరిణామాల మధ్య కేంద్ర ఎన్నికల కమిషన్ ఈవీఎం- వీవీప్యాట్ల రాండమైజేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను తాజాగా వెల్లడించింది. పోలింగ్ గడువు సమీపిస్తోన్న నేపథ్యంలో అస్సాం, కేరళతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ఈవీఎం-వీవీప్యాట్ల మొదటి రాండమై జేషన్ ప్రక్రియ పూర్తయినట్లు ప్రకటిం చింది. ఈ ప్రక్రియ ద్వారా రూపొందిన జాబితాలను సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించినట్లు ఈసీఐ పేర్కొంది. వీటితో పాటు ఏప్రిల్ 9న పోలింగ్‌కు వెళ్లే గోవా, కర్ణాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లోని ఉపఎన్నికలకు సంబంధించిన ఈవీఎంల మొదటి రాండమైజేషన్ కూడా పూర్తయినట్లు తెలిపింది. ఈవీఎంలను వాటి పోలింగ్ స్టేషన్లకు కేటాయించడానికి రెండు దశల రాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తారు. మొదటి దశలో- జిల్లా స్థాయి గోడౌన్ల నుండి ఈవీఎంలను అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయిస్తారు. అనంతరం రెండవ దశలో నియోజకవర్గాల నుండి అవి పోలింగ్ స్టేషన్లకు అలొకేట్ అవుతాయి.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని జిల్లా ఎన్నికల అధికారులు ఫస్ట్ లెవెల్ చెకింగ్ లో ఈవీఎం-వీవీప్యాట్ల మొదటి రాండమైజేషన్‌ను తప్పని సరిగా పూర్తిచేయాల్సి ఉంటుంది. దీన్ని అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో పూర్తి చేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.

# బెట్టింగ్ యాప్‌లకు బిగ్ షాక్... 300 ప్లాట్‌ఫామ్‌లు బ్లాక్ చేసిన ప్రభుత్వం



**న్యూఢిల్లీ:**భారత దేశంలో చట్టవిరుద్ధంగా నడుస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. తాజాగా అక్రమంగా పనిచేస్తున్న 300కు పైగా గ్యాంబ్లింగ్ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లను బ్లాక్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఇప్పటివరకు కేంద్రం బ్లాక్ చేసిన అక్రమ ప్లాట్‌ఫామ్‌ల మొత్తం సంఖ్య 8,400కు చేరింది.అక్రమ సైట్లపై చర్యలు..కాగా బ్లాక్ చేసిన ఈ ప్లాట్‌ఫామ్‌లలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ యాప్‌లు, క్యాసినో గేమింగ్ సైట్లు, బెట్టింగ్ ఎక్స్ఛేంజ్‌లు ప్రధానంగా ఉన్నాయి. అంతేకాకుండా డబ్బు వెచ్చించి ఆడే కార్డ్ గేమ్స్, రమ్మీ తరహా యాప్‌లు, మట్కా నెట్‌వర్క్‌లతో సంబంధం ఉన్న యాప్‌లపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. విదేశీ సర్వర్ల ద్వారా పనిచేస్తూ భారతీయ వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్న యాప్‌లను ప్రత్యేకంగా గుర్తించి బ్లాక్ చేస్తున్నారు.అక్రమ గేమింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్, 2025 కీలకంగా మారింది. 2025 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ చట్టం ప్రకారం చట్టవిరుద్ధంగా బెట్టింగ్ లేదా గ్యాంబ్లింగ్ నిర్వహిస్తే 3 ఏళ్ల వరకు జైలు శిక్ష, భారీ జరిమానాలు విధించేలా నిబంధనలు ఉన్నాయి.
ఈ రంగాన్ని సమర్థంగా నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ అక్రమ యాప్‌లను గుర్తించడం, సాంకేతికంగా బ్లాక్ చేయడం, వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడం వంటి బాధ్యతలు నిర్వహిస్తోంది.ఈ అక్రమ బెట్టింగ్ సైట్ల ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్, పన్ను ఎగవేత జరుగుతున్నట్లు కేంద్రం గుర్తించింది. బ్యాంకింగ్, డిజిటల్ పేమెంట్ గేట్వేలను దుర్వినియోగం చేస్తూ కోట్ల రూపాయలు విదేశాలకు తరలిస్తున్న నెట్‌వర్క్‌లపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ప్రత్యేకంగా యువతను ఆకర్షించేలా సోషల్ మీడియా, ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రమోషన్ల ద్వారా ఈ యాప్‌లు విస్తరిస్తున్నాయి. సులభంగా డబ్బు సంపా దించవచ్చని చెప్పి వినియోగదారులను మోసం చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుం టోంది .ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేస్తూ, గుర్తింపు లేని యాప్‌లు,హెచ్చరిస్తోంది.

# ఉత్తమ్ నగర్‌లో ప్రార్థనల తర్వాత పోలీసులపై ముస్లింల పూలవర్షం



**న్యూఢిల్లీ:** న్యూఢిల్లీలోని ఉత్తమ్ నగర్‌లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం ఉంది. శనివారం ఉదయం ప్రార్థనల తర్వాత ముస్లింలు పోలీసులపై పూలవర్షం కురిపించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అసలు అక్కడ రంజాన్ వేడుకలు జరుగుతాయా, లేదా అనే సందేహాలు నెలకొన్న నేపథ్యంలో పోలీసులు, సైనిక బలగాల భద్రత మధ్య రంజాన్ వేడుకలు జరిగాయి.ఇటీవల హోలీ సందర్భంగా న్యూఢిల్లీలోని ఉత్తమ్ నగర్‌లో తరుణ్ అనే యువకుడిని కొందరు హత్య చేసిన సంగతి తెలిసిందే. చిన్న ఘర్షణ యువకుడి హత్యకు దారితీసింది. ఈ ఘటనతో ఉత్తమ్ నగర్‌లో కొద్ది రోజులుగా ఘర్షణ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా పలువురు హిందువులు, హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. హత్యకు ప్రతిగా ఈద్ వేడుకల్ని అడ్డుకుంటామని కొందరు హెచ్చరించారు. ఈ వార్నింగ్స్ నేపథ్యంలో ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగింది. రంజాన్ వేడుకలు ఎలా జరుగుతాయో అనే సందేహాలు మొదలయ్యాయి. కానీ, ఈ పరిస్థితిని సీరియస్‌గా తీసుకున్న ఢిల్లీ పోలీసులు ఇక్కడ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సహా వివిధ బలగాలకు చెందిన భద్రతా సిబ్బంది ఈ ప్రాంతంలో కొద్ది రోజులుగా మోహరించారు. ఇరుపక్షాల మధ్య ఎలాంటి ఘర్షణా తలెత్తకుండా చూశారు.
దీనిలో భాగంగా రంజాన్ రోజైన శనివారం మరింత భద్రత ఏర్పాటు చేశారు. దీంతో ఈ భద్రత మధ్య ముస్లింలు ఉదయం శాంతియుతంగా ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ వేడుకలు జరుపుకొన్నారు. దీంతో శాంతియుతంగా వేడుకలు జరిపేందుకు కారణమైన పోలీసులు, భద్రతా సిబ్బందిపైకి స్థానిక ముస్లింలు కొందరు పూలు చల్లి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు రాబోయే శ్రీరామ నవమి సందర్భంగా కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతను
కొనసాగించనున్నారు.

# ఉరుములు, పిడుగులతో భారీ వర్షాలు.. ఐఎండీ హెచ్చరికలు జారీ..

**న్యూఢిల్లీ:**దేశవ్యాప్తంగా వర్షాలు, ఉరుములు, మెరు పులతో కూడిన జల్లులు, ఈదురు గాలులకు సంబంధించి ఐఎండీ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే రోజుల్లో దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ తరహా వాతావరణం ఉంటుందని అంచనా వేసింది. తూర్పు, మధ్య, ఈశాన్య భారత్ లో వాతావరణ పరిస్థితులు తీవ్రం అవుతాయని ఐఎండీ తన తాజా నివేదికలో స్పష్టం చేసింది.భారీ వర్షపాతం, ఉరుములతో కూడిన గాలులు, వడగళ్ల వానలకు అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. మార్చి 21 నుంచి 24 మధ్య సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కింలో విస్తారమైన వర్షాలు పడతాయని.. మార్చి 21న కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంగా పరివాహక ప్రాంతం, పశ్చిమ్ బెంగాల్ లో గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, ఒడిశాలో 70 కిలోమీటర్ల వేగంతో గాలులతో పాటు వడగళ్ల వానలు కూడా కురిసే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది.
ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్, మిజోరాం, త్రిపురలలో ఉరుములతో కూడిన జల్లులు, బలమైన గాలులతో కూడిన వర్షపాతం ఉండనుంది. అలాగే అసోం, మేఘాలయా, అరుణాచల్ ప్రదేశ్ లో మార్చి 24న అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. తూర్పు, మధ్య భారత్ లోని బిహార్, జార్ఖండ్, ఛత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్ది రోజులు చెదురుమదురు వర్షాలు, బలమైన గాలులు ఉంటాయని ఐఎండీ అంచనా వేసింది.ఇక వాయువ్య భారత్ లో తడి వాతావరణం నెలకొని ఉంది. మార్చి 23న హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షం, హిమపాతం కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్ లో కూడా విస్తారమైన వర్షాలతో పాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని స్పష్టం చేసింది . పెద్ద ఎత్తున ఉరుములతో కూడిన జల్లులు దేశవ్యాప్తంగా నమోదవుతున్నాయని ఐఎండీ శాస్త్రవేత్త అఖిల్ శ్రీవాస్తవ ఏఎన్ ఐ వార్తా సంస్థకు తెలిపారు.శ్రీవాస్తవ మాట్లాడుతూ.. "ఢిల్లీలో నిన్న వర్షాలు కురవడంతో గరిష్ట ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. ఈ సాయంత్రం కూడా ఇదే విధమైన వర్షపాతం సంభవించే అవకాశం ఉందని మా అంచనా. అయితే, రేపటి నుంచి ఢిల్లీలో ఈ వాతావరణం



తగ్గుముఖం పట్టి, వర్షాల సంభావ్యత క్రమంగా తగ్గుతుంది" అని వివరించారు. శనివారం ఆకాశం ప్రధానంగా మేఘావృతమై ఉంటుందని.. మరుసటి రోజు పాక్షికంగా మేఘమయంగా మారుతుందని శ్రీవాస్తవ జోడించారు. "నిన్నటితో పోలిస్తే, ఈరోజు గరిష్ట ఉష్ణోగ్రతలలో సుమారు 2-3 డిగ్రీల సెల్సియస్ తగ్గుదల ఉండొచ్చు. అయినప్పటికీ, రేపటి తర్వాత ఉష్ణోగ్రతలు మళ్లీ పెరగడం ప్రారంభిస్తాయి" అని ఆయన వివరణ ఇచ్చారు.తూర్పు ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జార్ఖండ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ లోని కొన్ని ప్రాంతాలకు ఉరుములు, బలమైన ఈదురు గాలులు, వడగళ్ల వానల ముప్పు ఉన్నందున 'ఆరెంజ్ అలర్ట్' జారీ అయిందని ఐఎండీ శాస్త్రవేత్త ధృవీకరించారు.

# బంగాల్‌లో ఓటర్ల హక్కులు కాపాడతాం, బీజేపీ అలా చేస్తే చూస్తూ ఊరుకోం: మమత



**బంగాల్:** మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ, ప్రజల ఓటు హక్కులను ఎట్టి పరిస్థితుల్లో కూడా హరించనివ్వబోమని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కోల్?కతాలోని రెడ్ రోడ్ వద్ద జరిగిన ఈద్ ప్రార్థనల అనంతర ప్రజలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న ఓటరు జాబితాల సవరణపై ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రత్యేకంగా చేపట్టిన సవరణ ప్రక్రియ ద్వారా అసలైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే కుట్రగా అభివర్ణించారు. “మోదీ, బీజేపీ ఎవరైనా సరే మీ ఓటు హక్కును తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే మేము చూస్తూ ఊరుకోం. చివరివరకు పోరాడతాం” అంటూ మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఆమె వ్యాఖ్యలతో అక్కడున్న ప్రజలు చప్పట్లతో స్పందించారు భంగం చేసే ప్రయత్నాలను సహించబోం! ఓటరు జాబితా సవరణ పేరిట ప్రత్యేకంగా మైనారిటీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పేర్లు తొలగిస్తున్నారనే ఆరోపణలను (టీఎంసీ) నేతలు పునరుద్ఘాటిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ ఈ అంశాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చారు. “బంగాల్?ను లక్ష్యంగా చేసుకుని ప్రజలను విభజించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాంటి వారిని మేము అడ్డుకుంటాం,” అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సామాజిక ఐక్యతను భంగం చేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. తమ రాష్ట్రానికి ప్రత్యేకమైన సామరస్య సంస్కృతి ఉందని, ఇక్కడ హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు అన్నీ కలిసి జీవిస్తున్నారని గుర్తుచేశారు. ఇది ఐక్యతకు ప్రతీక అని, ఎవరూ బంగాల్ సామాజిక వాతావరణాన్ని చెడగొట్టలేరని స్పష్టం చేశారు. అయితే రెడ్ రోడ్ వద్ద జరిగే ఈద్ ప్రార్థనలు తూర్పు భారతదేశంలోనే అతిపెద్ద సమావేశాలలో ఒకటిగా భావిస్తారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడ చేరుతారు. అయితే ఎన్నికల సమయాల్లో ఈ వేదిక రాజకీయ పార్టీలకు కూడా ముఖ్యమైన అవకాశంగా మారుతుంది. ఈసారి కూడా అదే దృశ్యం కనిపించింది. భారీగా ముస్లిం ఓటర్లు పాల్గొనే ఈ కార్యక్రమంలో రాజకీయ సందేశాలు ప్రధానంగా వినిపించాయి. బంగాల్ జనాభాలో సుమారు 30 శాతం ముస్లింలు ఉన్నందున, వారి మద్దతు ఎన్నికల్లో కీలకం కానుంది. ఇక రాబోయే అసెంబీవారి మద్దతు ఎన్నికల్లో కీలకం కానుంది. ఇక్క ఎన్నికలు బంగాల్ రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి. టీఎంసీ వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు, గత ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన బీజేపీ మరింత బలపడాలని చూస్తోంది. 2019 లోక్‌సభ ఎన్నికలు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సాధించిన పురోగతిని కొనసాగించాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీల మధ్య రాజకీయ పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారుతోంది. బంగాల్?లో ఏప్రిల్ 23న, ఏప్రిల్ 29న ఎన్నికలు జరగనున్నాయి. మే 4వ తేదీన ఫలితాలు వెలవడనున్నాయి. కాగా, మమతా బెనర్జీ 10 కీలక హామీలతో పార్టీ మ్యానిఫెస్టోను ఆమె శుక్రవారం విడుదల చేశారు. సంక్షేమానికి, మహిళాభ్యుదయానికి అగ్ర ప్రాధాన్యమిచ్చారు. వ్యవసాయం, సాంఘిక సంక్షేమం, వైద్య సేవలతోపాటు యువతకు వరాలు ప్రకటించారు. లక్ష్మీ భండార్ పథకం కింద జనరల్ కేటగిరీ మహిళలకు నెలకు రూ.1500, ఎస్సీ/ఎస్టీలకు రూ.1700 చొప్పున అందజేస్తామని, నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.1500 సాయం అందిస్తామని చెప్పారు. ఇంటి వద్దే నాణ్యమైన వైద్య సేవలు అందించేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని, రాష్ట్రంలోని పాఠశాలలను ఆధునికీకరించడంతో పాటు ఈ–లెర్నింగ్ సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. రూ.30వేల కోట్లతో ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశ పెడతామని, ప్రతి కుటుంబానికీ శాశ్వత ఇంటి నిర్మాణం చేపట్టడంతో పాటు ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన తాగునీటి సరఫరా అందేలా చూస్తామని మమత హామీ ఇచ్చారు. ప్రజల గడప వద్దే ఆరోగ్య సేవలు అందించే ద్వారే చికిత్స పథకం కింద వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.

## భారత్ స్థావరాల నుంచి ఇరాన్‌పై అమెరికా దాడులు చేసిందా కేంద్రం క్లారిటీ




పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అమెరికా ఇరాన్‌పై దాడులు చేయడానికి భారత్ అనుమతి కోరిందని, భారత భూభాగం లేదా సదుపాయాలు ఉపయోగించిందని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. భారత పోర్టులు లేదా సైనిక సదుపాయాలను అమెరికా వినియోగిస్తోందన్న ప్రచారం పూర్తిగా ఫేక్ అని స్పష్టం చేసింది. ఇలాంటి సున్నితమైన అంశాలపై నిర్ధరణలేని సమాచారాన్ని పంచుకోవద్దని ప్రజలను హెచ్చరించింది. ఇటీవల అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో కొన్ని అంతర్జాతీయ మీడియా చర్చలు, సోషల్ మీడియా పోస్టులు వైరల్ కావడంతో ఆ అపోహలు మరింత పెరిగాయి. ముఖ్యంగా అమెరికా నౌకాదళం భారత పోర్టులను ఉపయోగిస్తోందన్న వ్యాఖ్యలు విస్తృతంగా చర్చకు దారి తీశాయి. అయితే వీటికి ఎలాంటి ఆధారాలు లేవని కేంద్రం స్పష్టం చేసింది.

## ఇజ్రాయెల్ ఫైటర్ జెట్‌ను టార్గెట్ చేసిన ఇరాన్ మిస్సైల్



**టెల్ అవివ్:** ఇజ్రాయల్ రక్షణ దళంకీలక ప్రకటన చేసింది. తమ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాన్ని.. ఇరాన్‌కు చెందిన యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిస్సైల్ సిస్టమ్ అటాక్ చేసినట్లు పేర్కొన్నది. ఇరాన్ గగనవీధిలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఇజ్రాయెల్ యుద్ధ విమానాన్ని పేల్చేందుకు ఇరాన్ ప్రయత్నించినట్లు ఐడీఎఫ్ చెప్పింది. సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్‌ను ఇరాన్ లాంచ్ చేసిందని, కానీ తమ యుద్ధ విమానం ఆ క్షిపణిని గుర్తించి, ప్రమాదం నుంచి తప్పించుకున్నదని ఐడీఎఫ్ పేర్కొన్నది.

## కాంగ్రెస్, రాహుల్ గాంధీ బీజేపీ బీ టీమ్ కేరళ సీఎం పినరయి విజయన్ విమర్శ




**కేరళ :** కాంగ్రెస్ పార్టీపై, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై కేరళ సీఎం పినరయి విజయన్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ.. బీజేపీ బీ టీమ్ అని విమర్శించారు. శనివారం ఒక మీడియా సంస్థతో మాట్లాడిన విజయన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేరళలో కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర దర్యాప్తు సంస్థలు దేశంలోని అనేక మంది ప్రతిపక్ష నేతలు, నాయకులపై కేసులు నమోదు చేస్తూ, అరెస్టులు చేస్తున్నారని, కానీ, కేరళ సీఎం పినరయి విజయన్‌ను మాత్రం ప్రశ్నించడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీపై విజయన్ ఫైర్ అయ్యారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ.. బీజేపీకి బీ టీమ్‌గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అంతేకాదు.. కాంగ్రెస్ పార్టీ ఒక వర్గానికి సపోర్ట్ చేస్తూ, మైనారిటీ, మెజారిటీ అంటూ దేశంలో మత రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ఇటీవల ముగ్గురు సీపీఐ (ఎం) పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ అండతో ఇండిపెండెంట్లుగా పోటీ చేయడంపై విజయన్ స్పందించారు. కొందరు పార్లమెంట్‌కు వెళ్లాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. వాళ్లు ఎంతోకాలంగా నిర్మించుకున్న రాజకీయ వారసత్వాన్ని చెడగొట్టుకుంటున్నారని అన్నారు. దెబ్బతీయాలనుకుంటున్నారని విమర్శించారు. కేరళలో సీపీఐ (ఎం) పార్టీకి చెందిన సీఎం పినరయి విజయన్ ఇతర పార్టీలతో కలిసి ఎల్డీఎఫ్ కూటమిగా పోటీ చేస్తున్నారు. 140 సీట్లున్న కేరళ అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఎన్నికలు జరగనున్నాయి. మే4నఫలితాలు వెల్లడవుతాయి.

## ‘భారత్‌లోకి 3,000 మంది ఉక్రేనియన్లు’- ఆ వార్తలపై కేంద్రం క్లారిటీ





**న్యూ ఢిల్లీ :** 3,000 మంది ఉక్రెయిన్ పౌరులు భారతదేశంలోకి ప్రవేశించి, తిరుగుబాటు గ్రూపులకు శిక్షణ ఇచ్చేందుకు ఈశాన్య ప్రాంతంలో దాక్కున్నారని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఖండించింది. సోషల్ మీడియాలో వచ్చిన ఈ పోస్టులను నకిలీవని తేల్చింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఏడుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఏ“3,000 మందికి పైగా ఉక్రేనియన్లు దేశంలోకి ప్రవేశించి, తిరుగుబాటు గ్రూపులకు శిక్షణ ఇచ్చేందుకు ఈశాన్య ప్రాంతంలో దాక్కున్నారని కొన్ని సోషల్ మీడియా పోస్టులు కనిపించాయి. వీరికి అమెరికా కిరాయి సైనికుల మద్దతు ఉందని, ఉగ్రవాదులకు చౌకగా డ్రోన్లను సరఫరా చేస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వచ్చాయి. ఈ వార్తలన్నీ ఫేక్. మిజోరం మీదుగా మయన్మార్‌లోకి అక్రమంగా ప్రవేశించిన ఏడుగురిని (ఆరుగురు ఉక్రేనియన్లు, ఒక అమెరికన్) ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఇమ్మిగ్రేషన్, భద్రతా సంస్థలు పూర్తి అప్రమత్తంగా ఉన్నాయి. ఈ చొరబాట్లపై దర్యాప్తు కొనసాగుతోంది” అని కేంద్రం ప్రకటనలో పేర్కొంది. అమెరికాకు చెందిన కీలక వ్యక్తి అరెస్ట్ఎన్ఐఏ అరెస్టు చేసిన ఏడుగురిలో అమెరికాకు చెందిన అంతర్జాతీయ భద్రతా విశ్లేషకుడు మాథ్యూ ఆరోన్ వాన్‌డైక్ కూడా ఉన్నాడు. అతడిని కోల్‌కతా విమానాశ్రయంలో ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. మాథ్యూ ఆరోన్ వాన్‌డైక్ మిలిటరీ కాంట్రాక్ట్ కంపెనీ సన్స్ ఆఫ్ లిబర్టీ ఇంటర్నేషనల్ (ఎస్ఓఎల్ఐ)ని స్థాపించాడు. తాను లిబియా విప్లవంలో పాల్గొన్నానని మాథ్యూ చెప్పాడు. ఆ సమయంలో పట్టుబడి జైలు శిక్ష అనుభవించానని వెల్లడించాడు. మాథ్యూ స్వస్థలం అమెరికాలోని మేరీలాండ్. తాను అంతర్జాతీయ వ్యాపారవేత్త, సైనికుడు, వార్ కరస్పాండెంట్, కాలమిస్ట్ అని తన వెబ్‌సైట్‌లో పేర్కొనడం గమనార్హం. ఆరుగురు ఉక్రేనియన్లు ఎవరెవరంటే? ఉక్రెయిన్‌కు చెందిన హర్బా పెట్రో, స్లైవియాక్ తారాస్, ఇవాన్ సుక్మానోవ్స్కీ, స్టెఫాంకివ్ మారియన్, హోంచరుక్ మాక్సిమ్, కమిన్స్కీ విక్టర్ అనే ఆరుగురు ఉక్రెయిన్ పౌరులను దిల్లీ, లఖ్‌నవూ విమానాశ్రయాల్లో ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. ఈ ఏడుగురు టూరిస్ట్ వీసాపై భారత్‌లోకి ప్రవేశించి, దేశ వ్యతిరేక సంస్థలతో పనిచేస్తున్నారని ఎన్ఐఏ తెలిపింది. భారత వ్యతిరేక తిరుగుబాటు గ్రూపులతో సన్నిహితంగా పనిచేసే మయన్మార్‌లోని సాయుధ మిలీషియాకు సహాయం చేస్తూ చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొన్నారనే ఆరోపణలపై వారందరిపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది. ఈ మేరకు ఎన్ఐఏ అధికారి ఒకరు తెలిపారు. న్ఐఏ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం14 మంది ఉక్రేనియన్లు వేర్వేరు తేదీలలో టూరిస్ట్ వీసాలపై దేశంలోకి ప్రవేశించారు. అయితే రిస్ట్రిక్టెడ్ ఏరియా పర్మిట్ (ఆర్ఏపీ) లేదా ప్రొటెక్టెడ్ ఏరియా పర్మిట్ (పీఏపీ) లేకుండా అసోంలోని గువాహటికి వెళ్లారు. ఆ తర్వాత మిజోరాంకు విమానంలో చేరుకున్నారు. ఆపై భారత్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తున్న మయన్మార్‌కు చెందిన ఎత్నిక్ ఆర్మ్డ్ గ్రూపుల కోసం డ్రోన్ వార్‌ఫేర్ ట్రైనింగ్, జామింగ్ టెక్నాలజీ రంగంలో శిక్షణను ఇవ్వడానికి ఈ బృందం అక్రమంగా మయన్మార్‌లోకి ప్రవేశించింది. తద్వారా వీరు జాతీయ భద్రతకు, దేశ ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. కాగా, అరెస్టైన ఏడుగురిని ఎన్ఐఏ మార్చి 16న కోర్టులో హాజరుపర్చింది. న్యాయస్థానం కలిగిస్తున్నారు. కాగా, అరెస్టైన ఏడుగురిని వారిని 11 రోజుల పాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులుఈ క్రమంలో 3 వేల మంది ఉక్రేనియన్లు భారత్‌లో ప్రవేశించారని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. వారందరూ తిరుగుబాటు గ్రూపులకు శిక్షణ ఇచ్చేందుకు ఈశాన్య ప్రాంతంలో దాక్కున్నారని పోస్టులు కనిపించాయి. దీంతో కేంద్ర సర్కార్ అప్రమత్తమైంది. ఇలాంటి ఫేక్ వార్తలను నమ్మొద్దని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటనను రిలీజ్ చేసింది. భారత్‌పై కుట్ర–ఇద్దరు అరెస్ట్భారత్‌లో ఉగ్రదాడులు జరిపేందుకు కుట్ర పన్నుతున్న ఓ ముఠాను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు ఇటీవలే పట్టుకున్నారు. పుణ్యక్షేత్రాలు, కీలక ప్రదేశాల ఫొటోలు, వీడియోలు, లొకేషన్ వివరాలు సరిహద్దు అవతల ఉన్న పాకిస్థాన్ హ్యాండ్లర్లకు సోషల్ మీడియా ద్వారా పంపుతున్నారనే ఆరోపణలపై పాక్ ఆధారిత గ్యాంగ్‌స్టర్ నెట్‌వర్క్‌కు చెందిన ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన యూపీలోని హాపుడ్‌లో జరిగింది.

# హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు- భారత్ ఎల్పీజీ ట్యాంకర్లు కదులుతున్నాయా?



**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి పరిస్థితి ఉద్రి క్తంగా మారింది. గత 24 గంటలుగా ఆ కీలక మార్గంలో క్రూడ్ ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. అదే సమ యంలో భారత్‌కు చెందిన రెండు ఎల్పీజీ ట్యాం కర్లు ప్రయాణానికి సిద్ధమవుతున్నట్లు సమా చారం వెలువడటం ప్రాధాన్యం సంతరిం చుకుంది. వందలాది నౌకలు తీర ప్రాంతాల్లోనే! ప్రపంచ ఇంధన సరఫరాల్లో కీలక పాత్ర పోషించే హోర్ముజ్ జలసంధి ద్వారా దాదాపు 20 శాతం చమురు, సహజ వాయువు సరఫరాలు జరుగుతుంటాయి. ఇరాన్ హెచ్చరికల నేపథ్యంలో ఆ మార్గంలో నౌకా రవాణా తీవ్రంగా ప్రభావితమైంది. గల్ఫ్ ప్రాంతం నుంచి బయలుదేరే నౌకలను లక్ష్యంగా చేసుకోవచ్చని తెహ్రాన్ సంకేతాలు ఇవ్వడంతో వందలాది నౌకలు తీర ప్రాంతాల్లోనే నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో భారత్?కు చెందిన ఎల్పీజీ ట్యాంకర్లు పైన్ గ్యాస్, జాగ్ వసంత్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జా తీరానికి సమీపంలో ఉన్నట్లు నౌకా ట్రాకింగ్ డేటా వెల్లడించింది. ఆ రెండు నౌకలు ప్రయాణానికి సిద్ధమవుతున్నట్లు సంకేతాలు ఇస్తున్నాయి. శనివారం వీటి ప్రయాణం ప్రారంభమయ్యే అవకాశ ముందని వాణిజ్య వర్గాలు భావిస్తున్నప్పటికీ, దీనిపై అధికారిక ధ్రువీకరణ ఇంకా వెలువడలేదు. కాగా, భారత షిప్పింగ్ మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారి రాజేశ్ కుమార్ సిన్హా ఆ విషయంపై స్పందిస్తూ, ట్యాంకర్ల కదలికలపై పూర్తి వివరాలు తమ వద్ద లేవని తెలిపారు. అయితే పరిస్థితిని ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని సంకేతాలు ఇచ్చారు. మరోవైపు, ఈ ప్రాంతంలో ఉన్న భారత నౌకల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం గల్ఫ్ ప్రాంతంలో భారత్‌కు చెందిన 22 నౌకలు ఉన్నట్లు సమాచారం. వీటి సురక్షిత రాకపోకలకు చర్యలు తీసుకుంటున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. “భారత నౌకలు సురక్షితంగా, అడ్డంకుల్లేకుండా ప్రయాణించేందుకు మేము కట్టుబడి ఉన్నాం” అని విదేశాంగ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. ప్రధాన మంత్రి అంతర్జాతీయ నాయకులతో కూడా ఈ అంశంపై సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఇటీవల కూడా ఇరాన్ కొన్ని భారత నౌకలకు హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లేందుకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఇది పరిస్థితి పూర్తిగా నిలిచిపోలేదని, కొంతవరకు పరస్పర చర్చల ఆధారంగా రవాణా కొనసాగుతున్నదనే సంకేతాలను ఇస్తోంది. అదేవిధంగా, పాకిస్థాన్‌కు వెళ్లే ఒక చమురు ట్యాంకర్ ఇటీవల ఈ మార్గాన్ని విజయవంతంగా దాటినట్లు షిప్పింగ్ డేటా సూచిస్తోంది. అవాంతరాలు ఎదురైతే! అయితే మొత్తం పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే కొనసాగుతోంది. ముఖ్యంగా అమెరికా–ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల ప్రభావం ఈ మార్గంపై స్పష్టంగా కనిపిస్తోంది. భద్రతా ఆందోళనల కారణంగా చాలా కంపెనీలు తమ నౌకలను నిలిపివేయడం లేదా మార్గాలను మార్చుకోవడం వంటి చర్యలు తీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో పైన్ గ్యాస్, జాగ్ వసంత్ ట్యాంకర్ల ప్రయాణం కీలకంగా మారింది. ఇవి సురక్షితంగా ప్రయాణం ప్రారంభిస్తే, ఇతర వాణిజ్య నౌకలకు కూడా మార్గం సుగమం అయ్యే అవకాశముంది. అదే సమయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైతే, హోర్ముజ్ జలసంధి పరిస్థితి మరింత క్లిష్టంగా మారే ప్రమాదం ఉంది. ప్రపంచ ఇంధన మార్కెట్లపై కూడా ఈ పరిణామాలు ప్రభావం చూపుతున్నాయి. సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశంతో చమురు ధరల్లో మార్పులు చోటు చేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ మార్గం స్థిరపడే వరకు అంతర్జాతీయ వాణిజ్య రంగం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏదేమైనా హోర్ముజ్ జలసంధిలో భారత ట్యాంకర్ల కదలికలు ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి.

## లక్ష్యాలకు చేరువయ్యాం.. మిలిటరీ చర్యను విరమిస్తాం



**వాషింగ్టన్:** ట్రుత్ సోషల్ వేదికగా డోనాల్ట్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్ ద్వారా తమ లక్ష్యాలకు చేరువైనట్లు ఆయన వెల్లడించారు. ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్య గురిం చి ట్రంప్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా తెలిపారు. ఇరాన్‌కు చెందిన క్షిపణి సామర్థ్యం, లాంచర్లు, ఇతర ఆయుధాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఇరాన్ ఇండస్ట్రియల్ బేస్‌ను కూడా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశ నేవీ, ఎయిర్ ఫోర్స్‌ను కూడా దెబ్బతీశామన్నారు. ఆయుధాలను యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ ఆయుధాలను కూడా ధ్వంసం చేశామన్నారు. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేసే సామర్థ్యాన్ని పూర్తిగా దెబ్బతీశామన్నారు. పశ్చిమాసియాలోని తమ మిత్రదేశాలను రక్షించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామన్నారు. ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ ఇతర దేశాల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. కీలకమైన హోర్ముజ్ జలసంధికి రక్షణ ఏర్పాటు చేయాలని, ఆ జలసంధిని వినియో గించే దేశాలు దానికి తగిన చర్యలు తీసుకో వాలన్నారు. ఒకవేళ ఎవరికైనా ఈ అంశంలో సహాయం అవసరమైతే తాము ఆ దేశాలను ఆదుకోనున్నట్లు చెప్పారు. తాము చేపట్టిన మిలిటరీ ఆపరేషన్ పట్ల శ్రద్ధ చూపిన వారికి థ్యాంక్స్ చెబుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడి చేసిన అమెరికా తన మిలిటరీ ఆపరేషన్‌ను నిలిపివేయాలనుకుంటున్నట్లు చెప్పారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY RNI NO ; TGBIL/25/A0887, CONTACT : 94906 17666